మాణిక్యమంటికాళ్లో కాళ్లు విరిగినవాణ్ణి కాళ్లోకూచో బెట్టితే కారంతా నెత్తుకై చెడిపోదుటోయ్?'

'త్వరగా ఆసుపత్రిచేర్చటానికి—'

'చూస్తావేంనురీ? వేగిరం బండికట్టించు వేగంపోతై నల్లగిత్తల్ని తగిలించు.'

'రెండుగంటలన్నా పడుతుందండి, ఎడ్లబండిమీద యితే. ఈ ఒక్కసారికే కారు దయచేస్తే—'

'రెండుగంటలేగా! ఇంతలో మునిగిపోలే! ఆస్పత్రిలోమటుకు వెళ్ళగానే మోహం చూస్తారేమిటి?'

'అవున్లెండి!'

* * *

'ఎక్కడా కనిపించటంలేదు, రాజయ్యా?'

'రోశాయిటగ్గిర ఆస్పత్రిలో బడున్నావండి.'

'కాస్త నయంగాఉందా?'

'రాత్రి రోశాయి పోయినాడండి!'

'అట్లాగా? నాకుతెలీదే?'

'ఊళ్లో అందరికీ తెల్లారక మునుపే తెలిసిందండి.'

'నాకెవ్వరూ చెప్పలేదేం? ఊరిపెద్దనుగదా నాకు తెలియకళ్లా, రాజయ్యా?'

'ఎవరికితెలిసి ఏముందిలెండి? ఊరికళేపోయింది. ఎక్కడచూసినా రోశాయేవుండేవాడు. రోజల్లాపాడుతూ ఎగురుతూ వుండేవాడు. సినిమాపాటలెంతచమత్కారంగా పాడేవాడండి! పాట పాడుకుంటూ ఎంతచాకిరయినా చేసేవాడు, ఈపని నావల్లకాదనే వాడుకాడండి, పెద్దబాబుగారు వాణ్ణి తన పెంపుడుకొడుకని చెప్పుకునే వారు. కన్న ఒక్కకొడుకూపోయి ఆ ముసల్ది అల్లాడుతుంటే చూడ శక్యంకాకుండావుంది...'

'పోనీ చూడు, రాజయ్యా, ఊళ్లోజనం రోశాయిని మరిచేదాకా మనరేడియో వింటూండమను.'

'రోశాయికి రేడియో సాటొస్తుందాండి? ఎక్కడి మాట?'




మలయ మారుతము వలె సేదదీర్చి, శరత్కాల చంద్రునివలె చల్లదనం కల్గించును.

శ్రీవిస్ ఆమ్లా తలనూనె

అనేక సంవత్సరాల పరిశోధనాఫలితంగా తయారు చేయబడినది. తలవెండ్రుకలను అందముగా పెంచును. వెండ్రుకలను తుమ్మెద రెక్కలవలె నల్లపరచును. మెదడుతో పనిచేయువారికి వరప్రసాదము.

ఎస్. విశ్వనాధం అండ్ కంపెనీ,

44 బందరువీధి, మద్రాసు.

